# రాధా మాధవీయం

సింహం



**"రా ! అమ్మా రా!"**

పరంధామయ్యగారు కూతుర్ని సాదరంగా ఆ గదిలోకి తీసుకువచ్చారు

రాధ పాలపిట్టరంగు కొత్తచీర కట్టుకుని మెళ్ళో నెక్లెసు తళతళ లాడుతూ వుండగా, సిగలో పువ్వులు ఘుమఘుమలాడుతూ వుండగా ఒక ప్రక్క తల్లి ఇంకో ప్రక్క తండ్రి నెమ్మదిగా నడిపించుకు రాగా తలవొంచుకుని వచ్చి అక్కడున్న చాపమీద కూర్చుంది ఆ చాపమీద ఇంకా ఇద్దరు ముగ్గురు ఆడవాళ్ళు కూర్చుని వున్నారు.

ఎంత చదువుకున్నా సాంప్రదాయకమైన కుటుంబంనుండి వచ్చిన రాధ తన పెళ్ళిచూపుల సందర్భంగా నలుగురిలో తలెత్తుకుని కూర్చోలేక పోయింది

రాధకి ఎదురుగా సోఫామీద ఒక ముసలాయన, వయసు అరవైదాకా వుండొచ్చు, కూర్చుని వున్నాడు అతని ప్రక్కన పెళ్ళికొడుకు ఫుల్ సూటులో కూర్చుని వున్నాడు పెళ్ళి కొడుకు ప్రక్కనవున్న మరో సోఫాలో అతని స్నేహితుడు కిరణ్ కూర్చొని వున్నాడు కిరణ్ కెదురుగా వున్న సోఫాలో పరంధామయ్యగారు పైమీద కండువా సర్దుకుంటూ వినయంగా కూర్చొని వున్నారు

గతంలో ఆయన కాలేజీ ప్రిన్సిపాల్‌గా చేస్తున్నప్పుడు చాలామందికి చాలారకాల పరీక్షలు నిర్వహించారు కాని ఇప్పుడాయనే ఒక పరీక్ష నెదుర్కోబోతున్నారు తన గారాల పట్టి రాధకి ఈ పెళ్ళయిపోతే అతని గుండెలమీద భారం దిగిపోతుంది. ఎందుకంటే అతనికి ముగ్గురాడ పిల్లలు. పెద్దవాళ్ళిద్దరికీ తను వుద్యోగం చేస్తున్న సమయంలోనే పెళ్ళిళ్ళు చేసి పంపించేసారు. తన అంతస్తుకు తగ్గట్లుగా కలిగిన వాళ్ళ ఇళ్ళల్లోనే పడేసారు పెద్దాడ పిల్లలిద్దర్నీ. ఆ తరువాత వాడు నారాయణ.

నారాయణ విషయంలో ఆయన నమ్మకాలు ఆచారాలు దెబ్బతిన్నాయి

చిన్నప్పట్నుండి పరువు, మర్యాద, సాంప్రదాయం గల కుటుంబంలో పుట్టి పెరిగిన పరంధామయ్యగారికి తన జీవిత కాలంలో వాటికి భంగం కలిగితే సహించలేని మనస్తత్వం ఏర్పడింది.

బయట ప్రపంచంలో ఆయన ఛాందసుడిగా పేరుపడ్డారు.

ఇప్పటికీ ఆయన మూడు పూట్లా సంధ్యావందనం చేస్తారు పగలూ రాత్రీ కూడా మడి పంచ కట్టుకునే భోం చేస్తారు ఒక్కగానొక్క కొడుకు నారాయణ కూడా అలాగే చెయ్యాలనీ ఆంక్షలు పెట్టేవారు. వయసు పెరుగుతున్న కొద్దీ నారాయణ ఆ చాదస్తాలకి విసుక్కొనేవాడు

చదువు పూర్తయాక చెప్పా పెట్టకుండా



కిన్నెర ఆర్ట్ థియేటర్స్ (హైదరాబాదు) వారు ఏర్పాటుచేసిన శ్రీశ్రీ ప్రథమ వర్ధంతి సభలో శ్రీశ్రీ చిత్ర పటానికి పూలమాల వేస్తున్న సినీ నిర్మాత శ్రీ యం యస్ రెడ్డి.

ఒక రోజు మరో కులం అమ్మాయిని పెళ్ళి చేసుకుని దిగబడ్డాడు నారాయణ

నిప్పుల మీద గుగ్గిలం జల్లినట్లు భగ్గుమన్నారు పరంధామయ్యగారు

మొదటిసారిగా జీవితంలో విపరీతమయిన కోపం వచ్చింది పరంధామయ్యగారికి

కాని చెట్టంత కొడుకుని ఏమనలేక ఒక్కగా నొక్క కొడుకని కూడా ఆలోచించకుండా ఇంట్లోంచి తరిమేసారు తను బ్రతికుండగా కులభ్రష్టత్వం సహించ లేనన్నారు తన కొడుకు చచ్చిపోయాడనుకున్నారు గుండె రాయి చేసుకున్నారు

ఆ తరువాత పరంధామయ్యగారు రిటైరయారు

అప్పటికి రాధ గియ్యేస్సిలోకి వచ్చింది

కాలేజిలో చేరిన రాధ కూడా ఎవరో అబ్బాయితో తిరుగుతోందని చూచాయగా వార్తలందేయి పరంధామయ్యగారికి

ఆయన గుండెల్లో గునపం దిగినట్లయింది కొడుకలా చేసాడు. తన గారాల కూతురు కూడా తనను మోసం చేస్తుందా ! ఏమో ! !

అయినా ఆయనకి అంతకు మించిన వివరాలు రాధ విషయంలో దొరకలేదు. అయినా ఒక కన్ను రాధ మీద వేసే వుంచేరాయన. కానీ రాధ ప్రవర్తనలో ఎక్కడా ఆయనకి ఏ విధమైన అనుమానం కలగలేదు

అయినా ఎందుకైనా మంచిదని రాధకి తొందరగా పెళ్లి చేసెయ్యాలని వేగిరపడసాగారాయన,



# రాధా మాధవీయం

రెండేళ్ళ నుండి ప్రయత్నిస్తూ వుంటే ఇంత కాలానికి మంచి సంబంధం దొరికింది

పెళ్లికొడుకు కృష్ణ బాగా చదువుకున్నవాడు. ఏదో పెద్ద ఫరమ్‌లో ఆఫీసరుద్యోగం చేస్తున్నాడు పెళ్లికొడుకు తండ్రి చలపతిరావు పరంధామయ్యగారి బాల్యస్నేహితుడు. అంతస్తు హోదాలో పరంధామయ్యగారికి తగినవాడు. కులం గోత్రం మాటా మంతీ అన్నీ కలిసాయి— ఈ సంబంధం సెటిలయిపోతే చాలని మనసులోనే వెయ్యి దేవుళ్లకు మొక్కుకుంటున్నారు పరంధామయ్యగారు

"అమ్మా ! ఓసారి తలెత్తి చూడమ్మా !"

పెళ్లి వారికి తన కూతురి అందమైన ముఖం కనబడాలని కాబోలు తలెత్తమన్నారు పరంధామయ్యగారు

"ఎందుకురా పరం? అమ్మాయిని ఇబ్బంది పెడతావు! నీ కూతుర్ని మేము వేరే చూడాలా!"

ఆత్మీయత ధ్వనించింది చలపతిరావుగారి గొంతుకలో

రాధ నెమ్మదిగా తలెత్తి చూసింది, అదే సమయానికి పెళ్ళికొడుకు కృష్ణ కూడా రాధని చూసేడు

ఇద్దరి చూపులూ కలుసుకున్నాయి.

కృష్ణని చూసిన రాధ గతుక్కుమంది

గుండె వేగంగా కొట్టుకుంది మొహం అంతా చెమటలు పట్టేసింది గొంతులో ఏదో అడ్డం పడినట్లయింది

ఎవరితను?

నిజంగా చలపతిరావు గారబ్బాయ్ కృష్ణేనా! లేకపోతే పిరికితనంతో తననుండి పారిపోయిన మాధవా !

## స్త్రీ హృదయం

యుగయుగాలుగా
బాధలు సహిస్తూ సహిస్తూ—
తర తరాలుగా
కష్టాలు పడుతూ పడుతూ —
కఠిన శిలగా మారిపోయింది
స్త్రీ హృదయం !
కాని—
అంతటి కఠిన శిలమా
వెన్నలా కరిగించడానికి —
ఓ చిరు ప్రేమజల్లు
చాలు !

— కోనే నాగవెంకటఆంజనేయులు.

అవును ఇతను మాధవ్ కాదు ఇతను మాధవ్‌కాదని ఆ చిరునవ్వే చెబుతోంది. మాధవ్ నవ్వినంత చక్కగా సమ్మోహనకరంగా నవ్వేవాళ్లు ఈ భూమ్మీదే వుండరేమో !

మరి ఆ పోలిక !!

ముమ్మూర్తులా మాధవ్‌లాగే వున్నాడే!!

తికమక పడిపోసాగింది రాధ.

"జానకీ! అమ్మాయిని లోపలికి తీసుకెళ్ళు"

భార్యకి చెప్పేసి పరంధామయ్యగారు పెళ్ళి వారితో మాటలకి దిగేరు

గదిలో కొచ్చేసిన రాధకి కాస్త ఊపిరి తీసుకోడానికి అవకాశం దొరికింది

ఎంతాశ్చర్యం ? !

తన మాధవ్‌కి ఈ కృష్ణకి ఎంత దగ్గర పోలికలున్నాయి ! ?

పక్కన చలపతిరావుగారు వారి కుటుంబం లేకపోతే తను కృష్ణని చూసి మాధవే ననుకుని పొరబడి వుండేది !

మాధవ్ ! !

రాధ మనసు గతాన్ని నెమరువేసింది

* * *

"మాధవ్ ! మనిద్దరివీ కులాలు వేరు. మన పెళ్ళికి మా నాన్నగారు చస్తే ఒప్పుకోరు "

"అయితే ఏం చేద్దాం ?"

"చేసేదేముంది ? మా అన్నయ్యలాగే మనంకూడా చెప్పపెట్టకుండా ఏ గుళ్ళోనో పెళ్ళి చేసేసుకోవడం, ఇక్కడినుండి ఎగిరి పోవడం."

"వద్దు రాధా ! నువ్వంత సాహసం చెయ్యగలవేమోకాని నేనంత ధైర్యం చెయ్యలేను. మనిద్దరిదీ ఒకే కులం కాకపోవచ్చు. నిన్ను నేను లేవదీసుకువెళ్తే నా కులంలో వున్న నా చెల్లెలికి పెళ్ళవదు అంతేగాదు, నాకు ఇంకా స్థిరమైన ఉద్యోగం లేదు నా కుటుంబాన్ని పోషించుకోడానికే నాకు గగనమైపోతోంది కలిగిన ఇంట్లోంచి వచ్చిన నిన్ను ఏ లోటూ లేకుండా చూసుకోవాలంటే నాకు ఏదైనా మంచి ఉద్యోగం దొరకాలి ఈలోగా నా చెల్లెలి పెళ్ళవ్వాలి. అంతదాకా మనం ఆగాలి తప్పదు "

ఆ మాటలకి నీరుగారిపోయింది రాధ

"ఈ మాటలు చెప్పడానికా నన్ను ప్రేమించానన్నావు అంత ధైర్యంలేనివాడివి నా వెంట ఎందుకు పడ్డావు ? నన్నెందుకు ఆశపెట్టావు?"

ఆవేశపడిపోయింది రాధ

"ఆవేశం కాదు రాధా ! వాస్తవాన్ని కాస్త ఆలోచించు నిన్ను ఈపళంగా పెళ్ళి చేసుకుంటే నా కుటుంబంలో వచ్చే ఇబ్బందులు చెప్పాను అలాగే మీ కుటుంబంలో కూడా మీ నాన్నగారు సాంప్రదాయం, ఆచారాలు పాటించే మనిషి, ఇంత హఠాత్తుగా మనం పెళ్ళి చేసుకున్నామని తెలిస్తే ఆయన గుండె ఆగిపోవచ్చు అందుకని మనం కొంతకాలం ఓపిక పడదాం ఈలోగా అన్నీ సర్దుకుంటాయి మీ నాన్నగారికి కూడా

నచ్చజెప్పవచ్చు అంతగా కాదూకూడదూ అంటే ఈ నిర్ణయాన్ని ఆవేళే అమలు చేద్దాం ఏమంటావు ?''

ఆ మాటలు విన్న రాధకు రోషంతో ముఖం ఎరుపెక్కింది .

''ఛ ! ఈ నీతి వాక్యాలు చెప్పడానికా ఇన్నాళ్ళూ ప్రేమించానని నావెంటపడ్డావు నీకులం పేరు చెబితే మా నాన్నగారు చస్తే ఒప్పుకోరు. ఏనాటికైనా మనం సాహసం చెయ్యక తప్పదు. రోజుకొకరు పెళ్ళిచూపుల కొస్తున్నారు. వాళ్ళ ముందు కూర్చోలేక సిగ్గుతో చస్తున్నాను. పోనీ ఉన్న విషయం మా నాన్నగారికి చెబుదామన్నా అది విని అర్థం చేసుకునేటంత విశాల హృదయం ఆయనకి లేదు పైగా వెంటనే ఎవడో ఒకడ్ని తెచ్చి నా మెళ్ళో ఆ మూడుముళ్ళూ వేయించేస్తారు అందుకనే సిగ్గువిడిచి నీతో వచ్చేస్తానని చెప్పేను. కానీ నువ్వింత పిరికివాడివను కోలేదు. నీకు వారం రోజులు గడువిస్తున్నాను. వచ్చేవారం ఇదే టైముకి ఇక్కడికి వస్తాను నువ్విక్కడికివచ్చి నన్ను స్వీకరించేవో సరేసరి లేదా నీకూ ,నాకూ సరి ''

చరచరా నాగుపాములా నడుచుకు వెళ్ళిపోయింది రాధ.

అవనతవదనుడై ఆలోచిస్తూ చాలాసేపు ఆ పార్కులోనే వుండిపోయాడు మాధవ్

మరుసటి వారం –

అదే టైముకి అదే పార్కుకి మాధవ్ కోసం వెళ్ళింది రాధ చాలాసేపు ఎదురు చూసింది

కానీ అతను రాలేదు

''పిరికి గొడ్డు'' కసిగా తిట్టుకుంది రాధ

కానీ ప్రేమించిన మనసు అతనితో తెగతెంపులు చేసుకోడానికి ఒప్పుకోలేదు ఉండబట్టలేక అతని ఆఫీసుకు వెళ్ళి కనుక్కుంది మాధవ్ కేదో మంచి ఉద్యోగం వచ్చి మరో వూరు వెళ్ళిపోయాడని చెప్పారు అక్కడి వాళ్ళు.

ఆ వార్త విన్న రాధ ఉస్సురని కూలబడిపోయింది.

ఎంత పని చేసేడు మాధవ్?

ఒట్టి పిరికివాడే కాదు మోసగాడు కూడానా?

అలా అనుకోవడానికి మనసొప్పడం లేదు.

అతనికోసం మరో మూడు నెలలు ఎదురు చూసింది. అతను రాలేదు అతని వద్దనుండి ఎటువంటి జాబు కూడా రాలేదు

ఇంతలో పరంధామయ్య గారు సంబంధాలు చూడ్డం ఎక్కువ చేశారు

*   *   *

ఇదిగో ఇప్పుడొచ్చిన సంబంధం పరంధామయ్య దంపతులకు బాగా నచ్చిన సంబంధం

రాధ మరి ఆలోచించదలచుకోలేదు. తన మనసు ఏనాడో పరాధీనమయిపోయింది. పెళ్ళి తన శరీరానికే జరుగుతుంది. ఈ పెళ్ళి తన తల్లిదండ్రులను సంతోష పెట్టడానికి చేసుకుంటుంది ఆ మాటలే తన డైరీలో రాసుకంది.

ఆ మాటలనే మరో విధంగా తండ్రికి చెప్పింది.

అందులోని రాధ అంగీకారమే ఆ తండ్రికి అర్థమయింది

పెళ్ళి సశాస్త్రీయంగా జరిగిపోయింది.

పెళ్ళి తంతు జరుగుతున్నంతసేపూ పెళ్ళికొడుకు ఏదో నెపంతో రాధని తాకుతూనే వున్నాడు. అయినా రాధలో ఎటువంటి స్పందనా కలుగలేదు.

అది రాధ తొలిరేయి

ప్రతి కన్నెకూ పండగ రోజైన ఆ తొలి రేయి రాధకి మాత్రం నిస్సారంగా కనిపించింది.

మనసు లేని రాధ ఇప్పుడు కృష్ణ భార్య

తను మనసు లేని రాయినని తన భర్తకి చెప్పడం భావ్యమనిపించింది రాధకి

గదిలో పట్టెమంచంమీద దిండుకానుకుని ఒకప్రక్కగా వాలి కూర్చున్నాడు కృష్ణ.

ప్రక్కనే బల్లమీద పెట్టిన అగరొత్తుల వాసన గదంతా వ్యాపించింది.

పైన సీలింగు ఫ్యాను చప్పుడు చెయ్యకుండా తిరుగుతోంది

రాధ రెండడుగులు ముందుకువేసి కృష్ణకి అభిముఖంగా తలవంచుకుని నిలబడింది

''ఏమిటి'' అన్నట్లుగా చూసేడు కృష్ణ

''మీరు నన్ను సరిగా అర్థం చేసుకుంటానంటే మీకొక ముఖ్యమైన విషయం చెప్పాలి.''

తలవంచుకుని కుడికాలి బొటనవ్రేలు నేలకి రాస్తూ అన్నది రాధ

''నేను మాధవ్ అనే అతన్ని ప్రేమించాను. కాని అతను పిరికితనంతో నన్ను వదిలేసి వెళ్ళిపోయాడు నా మనసతనితోనే వెళ్ళిపోయింది కట్టె మాత్రం మీ ముందుంది– అనేనా !''

ఆశ్చర్యంతో తల పైకెత్తింది రాధ

అదే చిరునవ్వు. తనని సమ్మోహపరచి మాధవ్‌కి చేరువ చేసిన చిరునవ్వు

''మాధవ్ !''

అవునన్నట్లు తల పంకించేడు మాధవ్

సుడిగాలిలా వెళ్ళి అతన్ని చుట్టుకుపోయింది రాధ

''మాధవ్ ! నువ్వు నువ్వు నన్ను మోసం చేసేవేమో ననుకున్నాను ''

ఆనందంలో మాటలు తడబడసాగాయి రాధకి

కొంచెంసేపు గడిచాక ఇహ లోకంలోకి వచ్చింది రాధ

''మరి పెళ్ళిపీటల మీద నా ప్రక్కన కూర్చున్నది ఎవరు ?''

అనుమానంగా అడిగింది మాధవ్‌కి దూరంగా జరుగుతూ.

''నేనే''

అదే చిరునవ్వు.

''మరయితే పెళ్ళిచూపులనాడు వచ్చింది?''


''నా ఫ్రెండు కృష్ణ ''

''నాకేం అర్థం గావడం లేదు ''

అంతా అయోమయమై పోయింది రాధకి

''జరిగిందంతా చెబితేగాని నీ కర్థం గాదులే'' అంటూ చెప్పడాని కుపక్రమించాడు మాధవ్

''నేను చలపతిరావుగారి కొడుకు కృష్ణ ప్రాణ స్నేహితులం మా ఇద్దరికీ రూపంలో చాలా దగ్గర పోలికలున్నాయి ఆ రోజు నాకు వార్నింగిచ్చి వెళ్లిపోయాక చాలా సేపటికి నేను ఇల్లు చేరుకున్నాను ఇంటి దగ్గర అప్పటికే నాకు ఒక పెద్ద కంపెనీలో ఉద్యోగం ఇస్తున్నట్లూ వెంటనే వచ్చి జాయినయి పొమంటూ ఆర్డర్సు వచ్చి వున్నాయి నీతో చెప్పడానికి కూడా నాకు కుదరలేదు కానీ అప్పట్నించి నీ వివరాలు తెలుసుకుంటూనే వున్నాను. ఇంతలో మీ నాన్న గారు చలపతిరావుగారింటికి పెళ్లి సంబంధం



# 'నా జీవితంలో భగవాన్ ఎలా ప్రవేశించారు?'



— భూపతిరాజు
వెంకట లక్ష్మీ నరసింహరాజు

నేను పశ్చిమ గోదావరి జిల్లా జిన్నూరు గ్రామంలో ఒక వ్యవసాయ కుటుంబంలో జన్మించాను నాకున్న తాత్విక చింతన వంశపారపర్యంగా వచ్చినది మా పూర్వీకులు ఆస్తిక్య బుద్ధి కలవారు

నాకు సాంఘిక సేవపట్ల ఆసక్తి ఎక్కువగా ఉండేది నేనొక సోషల్ వర్కర్‌గా మిగిలిపోవాలని ఉండేది కష్టాలను సుఖాలుగా మార్చుకోవటానికి అలవాటు పడ్డాను జీవితముపట్ల విరుద్ధ వైఖరి లేదు.

ఒకరోజు రాత్రి నాకు ఒక స్వప్నము వచ్చినది ఆ స్వప్నములో ఒక ముసలి వ్యక్తి చేతిలో కర్రతోవచ్చి నన్ను మంచం మీదనుంచి లేవతీసారు నేనెంత వారిస్తున్నా వినకుండా మూడుసార్లు కుడి బుగ్గమీద ముద్దుపెట్టుకున్నారు ఆ సమయంలో నా తలగడ జారి క్రిందపడిపోతే తానే స్వయముగా దానినితీసి జాగ్రత్తగా నన్ను మంచం మీద పడుకోబెట్టినారు ఆయన ఎవరో ఎందుకు నన్నావిధంగా ముద్దుపెట్టుకోనడానికి వచ్చారో నాకా సమయంలో తెలీలేదు నావంక జాలిగా ఒకసారి చూసి ప్రస్తుతానికి సరిపోతుందిలే అనిచెప్పి నెమ్మదిగా వెళ్లిపోయినారు మూడురోజులు ఆ ముసలాయన ముద్దుపెట్టుకొన్న కుడి బుగ్గమీద చెమ్మగానే ఉన్నది చెరిపినా చెరగలేదు

నా స్వప్నంలో దర్శనమిచ్చిన వ్యక్తిని గురించి తెలుసుకొనుటకు తపిస్తూనే ఉన్నాను. ఒకరోజున మా ఊరి లైబ్రరీలో కూర్చొని ''ది హిందూ'' అను ఆంగ్ల దినపత్రికలో 'గ్రేట్ మెన్ ఆఫ్ ఇండియా' అను అడ్వర్టైజ్‌మెంటు చూసాను భారత దేశములో జన్మించిన పదిమంది మహాత్ముల గురించి ఆంగ్లభాషలో ప్రచురించారు వారు ప్రచురించిన పేర్ల క్రమములో ఏడవ పేరైన ''శ్రీ రమణ మహర్షి'' పేరు చదివేసరికి నా శరీరం జలదరించింది ఆ వ్యక్తి ఎవరో నా మనస్సును పక్వము చేయుటకు వచ్చినట్లుగా స్ఫురించింది వెంటనే మద్రాసు బుక్ పబ్లిషింగ్ హౌస్‌వారికి రాసి ''శ్రీ రమణ మహర్షి'' అను పుస్తకం తెప్పించినాను ఆ పుస్తకంలో ముద్రించి ఉన్న ఆయన పటమును చూచినంతనే నాకు స్వప్నములో దర్శనమిచ్చి ఆశీర్వదించిన అవతార పురుషుడు ఈ పటములో ఉన్న 'శ్రీ రమణ మహర్షి''ల వారు అని తెలిసినది

శ్రీ రమణ మహర్షి తమిళనాడులో 'అరుణచలము' అను పుణ్యక్షేత్రమందు ''శ్రీ రమణాశ్రమంలో జీవించి భగవాన్ శ్రీ రమణ మహర్షి''గా ప్రపంచ ప్రఖ్యాతిగాంచి తన 70వ సంవత్సరములో మహా నిర్వాణము చెందినారు. ఆయనకు వ్యక్తిగతమైన జీవితం లేదు ఆయన దర్శన మాత్రము చేతనే ప్రపంచంలో అనేక మంది జీవితంలో కృతార్థులైనారు ఆయన మహాత్ములకు మహాత్ముడు ఆయన సందేశం మానవజాతికి వెలుగు

నేను 1959వ సంవత్సరం జనవరిలో మొట్టమొదటిసారిగా తిరువణ్ణామలైలో ఉన్న రమణాశ్రమం దర్శించినాను ఆనాటినుండి ఈనాటి వరకు రమణ సందేశం వ్యాప్తి చేయుటకు నా జీవితం అంకితం చేసాను నేను కావాలని ఆయనను నా జీవితంలోకి తెచ్చుకొనలేదు ఆయనే నన్ను కావాలని తీసుకొని జీవితంలో కృతార్థుడిని చేసినారు ★

---

కోసం వచ్చారు అప్పుడు నాకీ ఆయిడియా వచ్చింది నేను కృష్ణ ఒకేలాగ వుంటాము కాబట్టి కృష్ణ స్థానంలో నేనే వచ్చి నిన్ను దక్కించుకోవాలన్పించింది. ఆ విషయమే కృష్ణతో మాట్లాడేను వాడు వెంటనే ఒప్పుకున్నాడు ఇద్దరమూ కలసి ఉన్నది ఉన్నట్లు చలపతిరావుగారికి చెప్పాము ఆయన చాలాసేపు ఆలోచించాక చివరికి నాకు సాయం చెయ్యడానికి అంగీకరించారు ఫలితం పెళ్లి చూపుల్లో మాత్రమే వాడు వున్నాడు తక్కిన పెళ్లి తంతులో నీ ప్రక్కన కూర్చున్నది నేనే ఇప్పటికైనా నీ అయోమయం తగ్గిందా!''

రాధని దగ్గరికి తీసుకుని పెదవులపై చుంబించాడు మాధవ్

రాధకి ఆనందంలో తలమునకలయింది ఏం మాట్లాడాలో తెలీక మాధవ్‌కి హత్తుకుపోయింది.

ఇంతలో సడెన్‌గా ఆలోచన వచ్చింది.

''అమ్మో! ఈ మోసం మా నాన్నగారికి తెలిస్తే ఆయన ఏం అఘాయిత్యం చేసు

## రాధా మాధవీయం

కుంటూరో! మాధవ్!''

కళ్ళనీళ్ళ పర్యంతంకాగా అక్కడున్న కుర్చీలో నిస్పృహగా కూలబడిపోయింది రాధ

నెమ్మదిగా రాధని లేవదీసి పరంధామయ్యగారి గది దగ్గరకి తీసుకువెళ్ళాడు మాధవ్

లోపల పరంధామయ్యగారు, చలపతిరావుగారు మాట్లాడుకుంటున్నారు

''ఒరేయ్! పరం! నువ్వింత విశాల హృదయంతో అర్థం చేసుకుని సహకరిస్తావనుకోలేదురా''

వీళ్ళు వెళ్ళేసరికి అంటున్నారు చలపతిరావుగారు

''నీ కోసమేమిటిరా! నా కూతురు కోసం ఒప్పుకుంటున్నాను ఇంతకు ముందు చాదస్తానికి పోయి కొడుకుని దూరం చేసుకున్నాను. ఇప్పుడు పట్టుదలకి మూర్ఖత్వానికి పోయి కూతుర్ని దూరం చేసుకోలేక రాజీపడ్డాను అంతేగాదు దాని డైరీ చదివాను ''మనసులేని కట్టె ఈ నా శరీరం'' అని అది రాసుకున్న మాటలు నా గుండెల్ని పిండేసాయి రాధ తల్లిదండ్రులను సంతోషపెట్టడానికి ఈ పెళ్ళి చేసుకుంటున్నట్లు రాసుకుందా డైరీలో నా సంతోషం కోసం ఇష్టంలేనివాడిని పెళ్ళి చేసుకోడానికి సిద్ధపడిన నా చిట్టితల్లి కోసం ఆ మాత్రం సర్దుకోలేనా! వీటన్నింటినీ మించి మాధవ్, ఏ కులం వాడైతేనేం, ఉత్తముడు సహృదయుడు, ఎదుటివాళ్ళని నొప్పించలేని మనస్తత్వం కలవాడు అటువంటివాని ఆదరణలో నా తల్లి సుఖపడుతుందనిపించింది.''

''అంటే! మాధవ్ నీకింతకు ముందే తెలుసా!''

ఆశ్చర్యంతో నోరు తెరిచారు చలపతిరావుగారు

''తెలీదు. పెళ్ళి రెండు రోజులుందనగా అతనే వచ్చి జరుగుతున్న నాటకమంతా చెప్పి పెద్దవాళ్లని మోసం చెయ్యలేనని తనని క్షమించమని వేడుకున్నాడు''

''అమ్మ దొంగా!!''

అల్లరిగా మాధవ్‌ని పెనవేసుకుంది రాధ. ★